



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



# 3000 కి.మీ



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

ఎన్టీఆర్ చైతన్యయాత్ర, నేను చేపట్టిన వస్తున్నా మీ కోసం పాదయాత్ర రెండూ తెలుగుదేశం పార్టీకి రెండుకళ్లయితే, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేశ్ "యువగళం" పాదయాత్ర తెలుగుదేశానికి మూడో కన్ను. టీడీపీ కేడర్‌లో సరికొత్త జోష్ నింపుతోంది. రెట్టించిన ఉత్సాహంతో పార్టీని ముందుకు తీసుకెళ్లే మరో ముందడుగే నారా లోకేశ్ "యువగళం". పాదయాత్ర 3000 కి.మీలు పూర్తిచేసుకోవడం అభినందనీయం.

- నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

**యువగళం జైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం:
**3023.7 కి.మీ.**

11-12-2023
నడిచిన దూరం:
**16.8 కి.మీ.**




### చారిత్రాత్మక మైలురాయి దాటిన

# యువగళం

పండుగ వాతావరణంలో 3,000 కి.మీ పైలాన్‌ను ఆవిష్కరించిన యువనేత

లోకేష్‌తో కలిసి అడుగులు వేసిన బ్రాహ్మణి, దేవాన్ష్, మోక్షజ్ఞ, భరత్

4



### ఆర్టికల్ 370 రద్దు

## రాజ్యాంగబద్ధమే అన్న సుప్రీంకోర్టు

- 2024 సెప్టెంబర్ 30లోగా జమ్ము కశ్మీర్‌కు ఎన్నికలు నిర్వహించాలి
- లద్దక్‌కు కేంద్రపాలిత ప్రాంత హోదాకు ఓకే
- మానవ హక్కుల ఉల్లంఘనపై దర్యాప్తు
- తీర్పు చారిత్రాత్మకమన్న ప్రధాని మోదీ

12



## కేసీఆర్‌కు చంద్రబాబు పరామర్శ

త్వరగా ప్రజాసేవకు పునరంకితం కావాలని ఆకాంక్ష



హైదరాబాద్: యశోదా ఆసుపత్రిలో తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌ను టీడీపీ అధినేత చంద్రబాబు సోమవారం పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కే.చంద్రశేఖర్ రావుకి ఆపరేషన్ జరగడంతో ఆయనను పరామర్శించడానికి వచ్చానన్నారు. ఆయనతో మాట్లాడాను. కేసీఆర్‌కు చికిత్స అందిస్తున్న డాక్టర్లతో కూడా మాట్లాడితే, ఆయన కోలుకుని మామూలుగా నడవడానికి 6 వారాలు పడుతుందని చెప్పారు.

- మిగతా 2లో..

### కాపు రిజర్వేషన్లకు

# కట్టుబడి ఉన్నాం




- కాపులకు మేలుచేసింది టీడీపీ ప్రభుత్వమే!
- వికేకర హత్యకేసుపై దర్యాప్తు జరిపిస్తాం
- కాపులతో ముఖాముఖిలో యువనేత లోకేష్

5

లోపలి పేజీల్లో..

నేడు రామానుజాచార్యుల ఆలయానికి చంద్రబాబు
2

విశాఖలో నాదెండ్ల మనోహర్ అరెస్ట్
పవన్ కల్యాణ్, అచ్చెన్నాయుడు, లోకేష్ ఆగ్రహం
3

కాకాణి సవాల్‌కు సిద్ధం: బుచ్చయ్య చౌదరి
10

పోలీసులకే రక్షణ లేదు.. సామాన్యుల పరిస్థితి ఏమిటి: వర్ల
9

ఉపాధ్యాయులకు జగన్ నమ్మక ద్రోహం: అశోక్‌బాబు
11

20న యువగళం జైత్రయాత్ర విజయోత్సవ సభ నిర్వహణకు ప్రత్యేక కమిటీల నియామకం
9

## యువగళం ముగింపు సభలో ఎన్నికల శంఖారావం పూరిస్తాం

- అచ్చెన్నాయుడు



20న భోగాపురం సమీపంలో సభ

హాజరుకానున్న చంద్రబాబు, పవన్, బాలకృష్ణ

2

### వైసీపీ ఎమ్మెల్యేల

## రాజీనామాల పరంపర

- తాజాగా మంగళగిరి ఎమ్మెల్యే ఆర్.కె.
- అదే బాటలో మరో 50 మంది!
- రానున్న ఎన్నికల్లో ఓటమి భయం
- పోటీని తప్పుకునేందుకు పలు మార్గాలు వెతుకుతున్న వైసీపీ నేతలు

11

## నేడు రామానుజాచార్యుల ఆలయానికి చంద్రబాబు

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మంగళవారం తమిళనాడులో శ్రీపెరుంబుదూరులోని రామానుజాచార్యుల ఆలయాన్ని దర్శించుకోను న్నారు. హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయం నుంచి మధ్యాహ్నం 2.30 గంటలకు ఆయన బయలుదేరి చెన్నై విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి రోడ్డు మార్గంలో రామానుజాచార్యుల ఆలయానికి చేరుకుంటారు. తిరుగుప్రయాణంలో చెన్నై విమానాశ్రయం నుండి రాత్రి 8.50 గంటలకు బయలుదేరి 10 గంటలకు విజయవాడ విమానాశ్రయం చేరుకుని, ఉండవల్లిలోని నివాసానికి వెళతారు.

# కేసీఆర్‌కు చంద్రబాబు పరామర్శ

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్‌కు ఫిజియోథెరపీ అవసరమని కూడా చెప్పారు. కేసీఆర్ త్వరగా కోలుకుంటున్నారు. ఆయన ఆరోగ్యం గురించి డాక్టర్లు చెప్పిన వివరాలు తెలుసుకున్న తర్వాత సంతృప్తికరంగా ఉంది. కేసీఆర్ త్వరగా కోలుకుని, మళ్లీ ప్రజాసేవ కోసం ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. ఒక్కోసారి జీవితంలో చిన్న చిన్న ఇబ్బందులు వస్తుంటాయి. ఆయన జారి కిందపడడంతో హిప్ జాయింట్ కు ఫ్రాక్చర్ అయింది. డాక్టర్లు చేసిన శస్త్రచికిత్స కూడా సఫలమైంది. వైద్యులు చెప్పిన వివరాలను బట్టి కేసీఆర్ త్వరలోనే కోలుకుంటారు. ఆయన ఎలాంటి ఇబ్బందులు లేకుండా మామూలుగా తిరుగుతారు. మెట్లెక్కడం, ఇతర పనులు మామూలుగానే చేసుకోవచ్చు. కేసీఆర్ పరిస్థితి తెలిశాక ఆయనతో ఓసారి మాట్లాడాలని అనిపించింది. అందుకే ఇవాళ ఆసుపత్రి వద్దకు వచ్చాను. కేసీఆర్ కోలుకోవాలని మరొక్కసారి మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఆయన ప్రజాసేవకు పునరంకితం కావాలని ఆకాంక్షిస్తున్నానని చంద్రబాబు వివరించారు.

**పలువురు ప్రముఖుల పరామర్శ**

యశోద ఆస్పత్రిలో కేసీఆర్‌ను పలువురు ప్రముఖులు, నేతలు పరామర్శిస్తున్నారు. తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.. కేసీఆర్ ను కలిసి మాట్లాడారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని గురించి వైద్యుల్ని అడిగి తెలుసుకున్నారు. మరోవైపు మెగాస్టార్ చిరంజీవి, ప్రముఖ సినీనటుడు ప్రకాశ్ రాజ్, బీఎస్పీ నేత ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ కూడా కేసీఆర్‌ను పరామర్శించి, క్షేమ సమాచారం తెలుసుకున్నారు. గత గురువారం రాత్రి ఎర్రవల్లి నివాసంలోని బాత్రూంలో జారిపడటంతో కేసీఆర్ ఎడమ తుంటికి తీవ్ర గాయమైన సంగతి తెలిసిందే. సోమాజిగూడలోని యశోద ఆస్పత్రి వైద్యులు ఆయనకు శుక్రవారం రాత్రి తుంటి మార్పిడి శస్త్రచికిత్స చేశారు. ప్రస్తుతం ఆయన ఆస్పత్రిలోనే ఉంటూ కోలుకుంటున్నారు.

## మోసగించిన జగన్ హాయిగా ఉన్నాడు.. మోసపోయిన మీరెందుకు చావాలి?

**ఉపాధ్యాయుడి ఆత్మహత్యాయత్నంపై లోకేష్‌స్పందన**

ఉద్యోగులకు ఇచ్చిన మాట తప్పి, మడమ తిప్పిన జగన్ మోసపు రెడ్డి ఊరికొక ప్యాలెస్ కట్టుకుని ఎంజాయ్ చేస్తుంటే.. అబద్ధపు హామీలను నమ్మి మోసపోయిన మీరెందుకు చావాలి మాస్టారు.. రండి.. అందరమూ కలిసి పోరాడుదాం. సైకో సర్కారును ఇంటికి సాగనంపుదాం అంటూ ప్రభుత్వ ఉపాధ్యాయులకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం చినముష్టూరులొ ప్రభుత్వ ఉపాధ్యాయుడు మల్లేశ్ ఆత్మహత్యాయత్నంపై ఎక్స్‌లో లోకేష్ స్పందించారు. జగన్ మాయమాటలు, హామీలతో మోసపోయిన కర్షక, కార్మిక, ఉద్యోగులంతా ఏకం కావాలంటూ ట్వీట్ చేశారు. వారికి టీడీపీ అండగా ఉంటుందని చెప్పారు.

అరాచక పాలనలో అక్షరాలు నేర్పే గురువులు ఆత్మహత్యాయత్నం చేయడం చాలా దారుణమని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తామని ఇచ్చిన హామీని.. గద్దెనెక్కి 200 వారాలు దాటినా జగన్ అమలు చేయలేదని మండిపడ్డారు. జీపీఎస్ పేరుతో జగన్ మరో వంచనకి తెరలేపాడన్నారు. జీతాలు ఏ నెలా సకాలంలో ఇవ్వడం లేదన్నారు. వీటికి తోడు బోధనేతర పనులు, తనిఖీల పేరుతో టీచర్లను సీఎం జగన్ వేధిస్తున్నాడని ఆరోపించారు. సర్కారు అరాచకాలపై ఉద్యోగులు, కర్షక కార్మికులంతా కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ పోరాటానికి టీడీపీ అండగా నిలబడుతుందని, అంతా కలిసి జగన్ ను ఇంటికి పంపిద్దామని లోకేష్ అన్నారు.

## ఇంకా మూడు నెలలే: అచ్చెన్నాయుడు

వైసీపీకి ఇక మిగిలింది మూడు నెలల సమయమేనని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నియోజకవర్గాల్లో అభ్యర్థులను కాదు కదా.. స్వయంగా ఆ పార్టీ అధ్యక్షుడినే మార్చినా వైసీపీ గెలిచే పరిస్థితి లేదన్నారు. పలు నియోజకవర్గాల్లో వైసీపీ ఇన్‌చార్జి లను మార్చిన నేపథ్యంలో ఎక్స్‌లో అచ్చెన్నాయుడు స్పందించారు.

## ఈ ప్రభుత్వాన్ని మార్చాలని ప్రజలు నిర్ణయించుకున్నారు: ధూళిపాళ్ల

ఎంత మంది అభ్యర్థులను మార్చినా ఈ సారి ఎన్నికల్లో వైసీపీ ఓటమిని ఎవరూ తప్పించలేరని టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అన్నారు. పలు నియోజకవర్గాల్లో వైసీపీ ఇన్‌చార్జిలను మార్చిన నేపథ్యంలో ఎక్స్‌లో నరేంద్ర స్పందించారు. ప్రజలు ఈ ప్రభుత్వాన్ని మార్చేయాలని నిర్ణయించుకున్నాక ఇక ఎంత మంది అభ్యర్థులను మార్చినా ఫలితం ఉండదన్నారు. ప్రజా వ్యతిరేకత ఉందని అభ్యర్థులను మార్చుకుంటూ పోతే పులివెందుల సహా 151 స్థానాల్లో మార్చాల్సిందేనని ఎద్దేవా చేశారు.

# యువగళం ముగింపు సభలో ఎన్నికల శంఖారావం పూరిస్తాం: అచ్చెన్నాయుడు



విజయనగరం: టీడీపీ యువనేత నారా లోకేష్ పాదయాత్ర ముగింపు సభలోనే ఎన్నికల శంఖారావాన్ని పూరిస్తామని ఏపీ టీడీపీ అధ్య క్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు.సోమ వారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. లోకేష్ పాదయాత్ర ముగింపు సభకు టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, నందమూరి బాలకృష్ణ హాజరవుతారన్నా రు. ఈ సభకు ఐదు లక్షల మంది వరకు జనం తరలివచ్చే అవకాశం ఉందన్నారు. పది రైళ్లు ఇప్పటికే బుక్ చేశామన్నారు. బస్సుల కోసం అన్ని ఆర్టీసీ డిపోలకు లేఖలు రాస్తామన్నారు. యువతకు భరోసా కల్పించాలని లోకేష్ యువ గళం పాదయాత్ర ప్రారంభిస్తే అన్ని వర్గాలకు ఆధారమైందన్నారు. యువగళం పాదయాత్రను అడ్డుకోవటానికి జగన్‌రెడ్డి సర్కారు అడుగడుగు నా ఆటంకాలు సృష్టించిందని మండిపడ్డారు. 220 రోజుల్లో 3,000 వేల కిలోమీటర్లు లోకేష్ పాద యాత్ర ఓ చరిత్ర అని అన్నారు. అనివార్య కారణాల వలన శ్రీకాకుళం వరకు కొనసాగించ టం లేదన్నారు. విశాఖ ఏయూ మైదాంలో సభ పెట్టాలనుకుంటే జగన్ అడ్డుకోవటం దారుణ మని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల 18న పాదయాత్ర ముగించి 20న మధ్యాహ్నం రెండు గంటలకు విజయనగరం జిల్లా భోగాపురం మం డలం పోలిపల్లిలో పాదయాత్ర ముగింపు సభ నిర్వహిస్తామని అచ్చెన్నాయుడు వెల్లడించారు.

**బస్సులు కేటాయించండి**

**అద్దె చెల్లిస్తామని ఆర్టీసీ వైస్‌చైర్మన్, ఎండీకి అచ్చెన్నాయుడు లేఖ**

అమరావతి: టీడీపీ జాతీయ ప్రధాన కార్య దర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు అవసరమైన బస్సులు అద్దె ప్రాతిపదికన కేటా యించాలని ఆర్టీసీ వైస్‌చైర్మన్, ఎండీకి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు లేఖ రాశారు. బస్సులకు అవసరమైన రుసుములను చెల్లిస్తామన్నారు. ఈనెల 20వ తేదీన విజయ నగరం జిల్లా భోగాపురం సమీపంలోని పోలిపల్లి వద్ద జరిగే ఈసభకు రాష్ట్రం నలుమూలల నుండి టీడీపీ కార్యకర్తలు,సానుభూతిపరులు, సామాన్య ప్రజలు పెద్దసంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉం దన్నారు. కాబట్టి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి సభాస్థలికి అవసరమైన సంఖ్యలో బస్సు లు కేటాయించాలని అచ్చెన్నాయుడు ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు.

# యువగళం 3,000 కిమీ వేడుకలు

## జాతీయ కార్యాలయంలో కేక్ కట్ చేసిన నేతలు



అమరావతి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర 3000 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగ శ్రవణ్ కిలారు ఆధ్వర్యంలో వేడుకగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్, ఎమ్మెల్సీ అశోక్ బాబు, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి, తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర, టీడీపీ నేతలు బొద్దులూరి వెంకటేశ్వరరావు, కట్టా జనార్ధన్, పంతగాని నరసింహ ప్రసాద్, ధారు నాయక్, పాతర్ల రమేష్, హసన్ బాషా, దేవినేని శంకర్ నాయుడు, తెలుగు యువత సభ్యులు గద్దె సుశీల్, పెద్ది శరత్, బండి సాయి, కందెల శివరాం, వర్ధన్, బసవయ్య అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. ఆ సందర్భంగా బుచ్చయ్య చౌదరి, షరీఫ్, నాగ శ్రవణ్ మాట్లాడారు.

**పాదయాత్రలో పరిణితితో కూడిన లోకేశ్ రాజకీయం కనిపిస్తోంది : బుచ్చయ్య చౌదరి**

నారా లోకేశ్ యువగళం పాదయాత్ర అప్రతిహతంగా ముందుకు సాగుతోంది. ప్రజా సమస్యలు తెలుసుకోవడమే లక్ష్యంగా, వారికి చేయూత అందించడమే ధ్యేయంగా ముందుకు సాగుతోంది. ఉద్యోగులు, కార్మికులు, కర్షకులు, యువత, మహిళలు ఇలా అన్నివర్గాల వారు లోకేశ్‌ను ఆదరిస్తున్నారు. యువగళం పాదయాత్ర 3వేల కిలోమీటర్లు పూర్తైంది. ఈ ప్రభుత్వం చంద్రబాబు నాయుడిపై పెట్టిన తప్పుడు కేసుల వల్ల పాదయాత్రకు మధ్యలో విరామం వచ్చింది. పరిణితితో కూడిన రాజకీయం లోకేశ్ పాదయాత్రలో కనిపిస్తోంది. లోకేశ్ నాయకత్వంలో యువతకు పార్టీలో అవకాశం కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ అరాచక ఆటవిక పాలన వల్ల రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కు వెళ్లింది. భారతదేశంలో ఎక్కడా లేనంత అవినీతి ఈ రాష్ట్రంలో ఉంది. విభజన వల్ల జరిగిన నష్టం కంటే జగన్ అస మర్థ పాలన వల్ల జరిగిన నష్టమే ఎక్కువ. ఈ ముఖ్యమంత్రి పాలనలో రాష్ట్రం, ప్రజల జీవితాలు అంధకారమయ్యాయి. వీటన్నింటికి పరిష్కారం టీడీపీ అధికారంలోకి రావడమే. టీడీపీ రాగానే ఒక నిర్దిష్టమైన లక్ష్యంతో రాష్ట్ర అభివృద్ధిని కొనసాగిస్తూనే అన్నివర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తుందని బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు.

**టీడీపీ అధికారంలోకి వస్తే ఏం చేస్తుందనే భరోసా దొరికింది: షరీఫ్**

యువగళం పాదయాత్ర 3వేల కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా పండగ వాతావరణం నెలకొంది. లోకేశ్ అవలీలగా పాదయాత్ర చేస్తు న్నారు. అన్ని సామాజికవర్గాలతో సమావే శమ వుతూవారి సాదక బాధకాలు తెలుసుకుంటు న్నారు. అలానే భవిష్యత్ లో ఏం చేస్తామో చెబుతూ వారికి అండగా నిలుస్తు న్నారు. టీడీపీ అధికారం లోకి వస్తే ఏం చేస్తుందనే భరోసా యువగళం ద్వారా ప్రజలకు దొరికింది. నారా లోకేశ్ టీడీపీని 30, 40 ఏళ్ల పాటు ముందుకు తీసుకెళ్లేలా స్థిరమైన నాయకుడిగా ఎదిగారు. భవిష్యత్ లో టీడీపీని ఎదుర్కోలేకనే ఈ ప్రభుత్వం చంద్రబాబునాయు డిని అన్యాయంగా జైల్లోపెట్టింది. అలానే యువగళం పాదయాత్రకు అనేక అడ్డంకులు సృష్టించింది. ప్రజల మద్దతు తో గెలవలేమని తెలిసే .. వైసీపీ దొంగఓట్లను నమ్ముకుంది. భవిష్యత్ లో డబ్బు, రౌడీయిజంతో పోలింగ్ బూత్ లు ఆక్రమించి గెలవాలనే దురాలోచన చేస్తోంది. వైసీపీకి ఓటమి భయం పట్టుకుందని షరీఫ్ చెప్పారు.

**పాదయాత్ర పూర్తయ్యాక లోకేశ్ అసలు సినిమా మొదలెడతారు : నాగ శ్రవణ్**

లోకేశ్ యువత తరుపున తన గొంతు వినిపించడానికి పాదయాత్ర చేపడితే ఈ ప్రభుత్వం ఆయన్ని అనేక ఇబ్బందులు పెట్టింది. ఆఖరికి నిలబడి మాట్లాడే వీలు లేకుండా చేయడానికి స్టూళ్లు కూడా లాక్కున్నారు, మాట్లాడకుండా మైక్ లాక్కున్నారు. ఎన్ని చేసినా లోకేశ్ వెనకడుగు వేయలేదు. 220 రోజులుగా లోకేశ్ సారథ్యంలో యువత ఆయన వెన్నంటే నడిచింది. జగన్ రెడ్డిని ప్రశ్నించడంలో ముందు ఉంటోంది. ప్రజల్లో తిరిగి లోకేశ్ కొత్త విషయాలు నేర్చుకున్నారు. పాదయాత్ర పూర్తయ్యాక లోకేశ్ అసలు సినిమా మొదలుపెడతారని శ్రవణ్ చెప్పారు.



# యువగళం-జనవాణి

# 219వ రోజు




## 11-12-2023

**నామవరం, పాయకరావుపేట నియోజకవర్గం, అనకాపల్లి జిల్లా.**

**3వేల కి.మీ.ల మైలురాయికి చేరుకున్న యువగళం... ప్రజాచైతన్యంలో సక్సెస్!**

రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అరాచకపాలనపై జనగళమే యువగళంగా నేను చేపట్టిన పాదయాత్ర ఈరోజు 3వేల కి.మీ.ల మైలురాయిని చేరుకోవడం ఆనందంగా ఉంది. ఈ మజిలీకి గుర్తుగా టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వైసిపి సర్కారు మూసేసిన అన్నా క్యాంటీన్లను పునఃప్రారంభిస్తామని హామీ ఇస్తూ ఫైలాన్ ను ఆవిష్కరించాను. అయిదుకోట్ల మంది ప్రజల ఆశీస్సులతో జనవరి 27వతేదీన కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాల చెంత నుంచి ప్రారంభమైన యువగళం పాదయాత్రను అడ్డుకునేందుకు సైకో ప్రభుత్వం చేయని ప్రయత్నం లేదు. జిఓ-1 విడుదల మొదలు...భీమవరంలో వాలంటీర్లపై తప్పుడుకేసుల వరకు ఎన్ని కుట్రలు పన్నినా యువగళాన్ని అడ్డుకోవడం ప్రభుత్వానికి సాధ్యం కాలేదు.ఉక్కుసంకల్పంతో అప్రతిహతంగా సాగుతున్న నా పాదయాత్రను ఎలాగైనా అడ్డుకోవాలని కుట్రపన్నిన సైకో సర్కారు... చివరకు సెప్టెంబర్ 9వతేదీన నిప్పులాంటి చంద్రబాబునాయుడుపై తప్పుడు కేసులు బనాయించి జైలులో పెట్టడం ద్వారా తాత్కాలికంగా బ్రేకులు వేయగలిగింది. 79రోజుల సుదీర్ఘ విరామానంతరం గతనెల 27వతేదీన రాజోలు నియోజకవర్గం పొదలాడ నుంచి తిరిగి ప్రారంభించాను. రాష్ట్రంలో ముంచుకొస్తున్న ఎన్నికలకు సన్నద్ధంకావాల్సి ఉన్నందున విధిలేని పరిస్థితుల్లో పాదయాత్రను ఈనెల 18వ తేదీన విశాఖజిల్లా అగనంపూడి వద్ద ముగించాలని నిర్ణయించాను. 400రోజుల్లో 4వేల కి.మీ.ల టార్గెట్ తో ప్రారంభమైన యువగళం నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోకపోయినా... దోపిడీ ప్రభుత్వంపై ప్రజలను చైతన్యవంతం చేయడంలో మాత్రం పూర్తిగా విజయవంతమైంది. ఈ నేపథ్యంలో యువగళం చైత్రయాత్ర విజయోత్సవ సభ ఈనెల 20వతేదీన భోగాపురం సమీపంలోని పోలిపల్లి వద్ద నిర్వహించాలని పార్టీ అధినాయకత్వం నిర్ణయించింది. ఈ సభకు టిడిపి అధినేత చంద్రబాబుతోపాటు సోదరుడు పవన్ కళ్యాణ్ హాజరవుతున్నందున రాష్ట్రవ్యాప్తంగా పార్టీశ్రేణులు ఆ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

పాదయాత్ర దారిలో తుని నియోజకవర్గం గాదరాడ సర్పంచ్ దూది కాంతారావు తమ సమస్యను చెబుతూ...నేను సర్పంచ్‌గా గెలిచాక పంచాయతీ ఖాతాలో పడిన ఒక్క రూపాయిని కూడా డ్రా చేయనివ్వలేదు. పంచాయతీ ఎకౌంట్‌లో పడిన రూ.10లక్షలను ప్రభుత్వం విద్యుత్ బకాయిల కింద లాగేసుకుంది. రూ.16లక్షలు సొంత డబ్బులు పెట్టి ఊళ్లో నీటిసరఫరా,పారిశుధ్య కార్మికులకు జీతాలు, రోడ్డు పనులు చేయించాను. వాటికి కూడా బిల్లులు ఇవ్వడం లేదు. పరువుకోసం అప్పులు తెచ్చి అభివృద్ధి చేశాను, రోజురోజుకు వడ్డీ పెరిగిపోతోంది. ఏంచేయాలో అర్థంకావడం లేదని వాపోయారు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని లక్షకోట్లు మింగేసిన జగన్‌కు రాష్ట్రప్రజలు అధికారమివ్వడంతో... ఆయన నేతృత్వంలోని ప్రభుత్వం నేరుగా పంచాయితీల నిధులను దొంగిలిస్తోంది

తుని నియోజకవర్గం ఎస్.అన్నవరంలో కాపు సోదరులతో సమావేశమై వారి సమస్యలు విన్నాను. అబ్బాయికాపు మాట్లాడుతూ... కాపులకు ఆర్థికంగా చేయూత నిచ్చేందుకు చంద్రబాబునాయుడు పలు సంక్షేమ కార్యక్రమాలు తీసుకొచ్చారు. కానీ జగన్ మాత్రం అప్పట్లో తీర్మానించిన 5 శాతం రిజర్వేషన్లు కూడా అమలు చేయడం లేదు. తునిలో కాపు కళ్యాణ మండపం ఏర్పాటు చేయాలని కోరాడు. అడ్వకేట్ కాలా గోపాలకృష్ణ మాట్లాడుతూ... కాపుల అండతోనే దాడిశెట్టి రాజా గెలిచారు. నా అన్న సత్యనారాయణ ఆంధ్రజ్యోతిలో పనిచేస్తూ ప్రభుత్వ తప్పులు ఎత్తి చూపుతున్నాడన్న అక్కసుతో రాజా దారుణంగా హత్యచేయించాడు. చార్జిషీట్‌లో రాజా పేరు కూడా లేకుండా చేశారు. దాడిశెట్టి రాజాపై కేసులు రీ ఓపెన్ చేసి శిక్షించాలని విన్నవించాడు. వరహాల బాబు మాట్లాడుతూ...కాపు బిడ్డలు ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా ఉండిపోతున్నారు. జగన్ కాపు కార్పొరేషన్ చైర్మన్ కు కనీసం కుర్చీ కూడా లేకుండా చేశారు. కాపు కార్పొరేషన్ కు ఏటా ఇస్తానన్న రూ.2 వేల కోట్లు ఇవ్వకుండా తీరని అన్యాయం చేశాడని వాపోయాడు. తొండంగికి చెందిన సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ...కాపులకు టిడిపి ప్రభుత్వం 5శాతం రిజర్వేషన్లు ఇస్తామని బిల్లు పాస్‌చేసి కేంద్రానికి పంపింది. జగన్ కూడా కాపులకు రిజర్వేషన్ ఇస్తామని చెప్పి ఓట్లేయించుకున్నారు. అధికారంలోకి వచ్చాక మాట తప్పాడని తెలిపాడు. ఈ సందర్భంగా కాపుసోదరులకు నేను చెప్పేది ఒక్కటే. జగన్ అంటే అబద్ధాలు, మోసం, వంచనకు ప్రతిరూపం. ఇప్పటికైనా కాపు సోదరులు ఆయన నిజస్వరూపాన్ని గుర్తించడం హర్షణీయం. కాపులకు 5శాతం రిజర్వేషన్ తోపాటు పాటు వారి సంక్షేమానికి రాబోయే టిడిపి-జనసేన ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని యువగళం సాక్షిగా నేను మాట ఇస్తున్నాను.

Yours
Nara Lokesh

## యువగళం పాదయాత్ర షెడ్యూల్

| ఇప్పటి వరకు నడిచిన దూరం: | సోమవారం నడిచిన దూరం: | 220వ రోజు 12-12-2023) |
| --- | --- | --- |
| 3023.7 కి.మీ. | 16.8 కి.మీ. | పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గం |

**ఉదయం**

- 8.00 - నామవరం విడిది కేంద్రం నుంచి పాదయాత్ర ప్రారంభం.
- 8.10 - నామవరంలో స్థానికులతో సమావేశం.
- 8.25 - దేవవరం గ్రామంలో బిసిలతో సమావేశం.
- 8.40 - వడ్డిమిట్టలో స్థానికులతో మాటామంతీ.
- 9.40 - గాడిచర్లలో మహిళలతో సమావేశం.
- 10.40 - ఉద్దండపురంలో స్థానికులతో సమావేశం.
- 11.25 - వేంపాడులో స్థానికులతో సమావేశం.
- 11.40 - చిన్నదొడ్డిగల్లులో భోజన విరామం.
- 2.00 - చిన్నదొడ్డిగల్లులో మహిళలతో ముఖాముఖి.

**సాయంత్రం**

- 4.00 - చినదొడ్డిగల్లు నుంచి పాదయాత్ర కొనసాగింపు.
- 4.15 - చినదొడ్డిగల్లులో కాపు సామాజికవర్గీయులతో భేటీ.
- 5.15 - కాగిత గ్రామస్తులతో మాటామంతీ.
- 5.30 - న్యాయంపూడిలో డ్వాక్రా మహిళలతో సమావేశం.
- 6.00 - వెదుళ్లపాలెంలో స్థానికులతో మాటామంతీ.
- 6.45 - గురుకులంలో కేబుల్ ఆపరేటర్లతో సమావేశం.
- 6.55 - నక్కపల్లి జంక్షన్‌లో రేషన్ డీలర్లతో సమావేశం.
- 7.05 - ఉపమాక అగ్రహారంలో స్థానికులతో సమావేశం.
- 7.50 - కృష్ణగోకులం ఉడా లేఅవుట్ విడిది కేంద్రంలో బస.

# విశాఖలో నాదెండ్ల మనోహర్ అరెస్ట్

**ట్రైకూన్ కూడలిలో రోడ్డు మూసివేతకు నిరసనగా ధర్నా**

**వైసీపీ ఎంపీ ఎంవీవీ నిర్మిస్తున్న కట్టడానికి వాస్తు బాగోలేదని రోడ్డును మూసేశారని మండిపాటు**




విశాఖపట్నం: జనసేన కీలక నేత నాదెండ్ల మనోహర్‌ను వైజాగ్‌లో పోలీసులు అరెస్ట్ చేశారు. శాఖలోని నోవాటెల్ హోటల్ వద్ద ఆందోళన చేస్తున్న మనోహర్‌ను, ఇతర జనసేన నేతలు, కార్యకర్తలను అదుపులోకి తీసుకుని పోలీసు వాహనంలో అక్కడినుంచి తరలించారు. ట్రైకూన్ కూడలిలో రోడ్డు మూసివేతను నిరసిస్తూ మనోహర్ నేతృత్వంలో జనసేన ధర్నా చేసింది.వైసీపీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ రియలెస్టేట్ వ్యాపారంలో భాగంగా నిర్మిస్తున్న కట్టడానికి వాస్తు బాగోలేదని కీలక మైన, ప్రజలకు ఎంతో ఉపయోగపడే రోడ్డును మూసేశారని ఈ సంద ర్భంగా మనోహర్ మండిపడ్డారు.వైసీపీ నేతల నిర్మాణాలకు వాస్తు దోషం ఉంటే రోడ్లను మూసేస్తారా? అని ప్రశ్నించారు.

తమ ధర్నా రాజకీయ కార్యక్రమం కాదని...శాంతియుతంగా చేస్తున్న నిరసన కార్యక్రమమని మనోహర్ చెప్పారు. తమ ధర్నా కార్యక్రమం గురించి తెలిసి పోలీసులు పలు విధాలుగా తమను అడ్డుకునే ప్రయత్నం చేశారని విమర్శించారు. తమ వాళ్లను ఎక్కడికక్కడ హౌస్ అరెస్ట్ చేశారని అన్నారు. వైసీపీ నేతల ట్రాప్‌లో పోలీసు అధికారులు పడొద్దని సూచించారు. రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా లేదని విమర్శించారు.

# ఎంపీ ప్రాజెక్ట్‌కు వాస్తు దోషం ఉందని రోడ్డు మూసేస్తారా?

## నాదెండ్లను విడుదల చేయకపోతే నేనే విశాఖ వస్తా: పవన్ కల్యాణ్

నాదెండ్ల మనోహర్ అరెస్ట్‌పై జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తీవ్రస్థాయిలో స్పందించారు. విశాఖపట్నంలో ట్రైకూన్ జంక్షన్‌ను మూసివేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుంటే నిరసన తెలిపి ఆకూడలిని తెరవాలని కోరిన మా నేత నాదెండ్ల మనోహర్‌ను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం అంటూ ధ్వజమెత్తారు. ప్రజల కోసం విశాఖ ట్రైకూన్ జంక్షన్ తెరవాలని కోరితే అరెస్ట్ చేస్తారా? అంటూ మండిపడ్డారు. ప్రజల సమస్యలు తీర్చాల్సిన మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, పోలీసు అధికారులు అందుకు భిన్నంగా స్థానిక ఎంపీ కోసం



జంక్షన్ మూసివేయడం ఏంటని పవన్ నిలదీశారు. ఆయన రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుకి వాస్తు దోషం ఉందని రోడ్డు మూసేయడం ఏంటని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ విషయాలను ప్రజాగొంతుకగా జనసేన వినిపిస్తుందని, ఇం దులో భాగంగా ప్రజాస్వామ్యయుతంగా నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో పార్టీ నేతలు, వీర మహిళలు సన్నద్ధమైతే పోలీసులు ప్రవర్తించిన తీరును ఖండిస్తున్నామని తెలిపారు.

నాదెండ్ల మనోహర్‌ను,ఇతర నేతలను పోలీసులుతక్షణమే విడుదలచేయాలని పవన్ డిమాండ్ చేశారు. 'ఇదే ధోరణిలో వైసీపీ ప్రభుత్వం వ్యవహరిస్తే నేను విశాఖపట్నం బయల్దేరి వస్తాను. ప్రజల తరఫున పోరాడతాను' అంటూ పవన్ కల్యాణ్ హెచ్చరించారు.

## నిరసన తెలిపే హక్కు కూడా లేదా: లోకేష్



విశాఖలో జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అరెస్ట్‌పై టీడీపీ జాతీ య ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మండిపడ్డారు.సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలుపుతున్న నాదెండ్ల మనోహర్, జన సేన నేతల అక్రమ అరెస్టుని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. ప్రతిపక్షాలకు నిరసన తెలిపే హక్కు కూడా లేకుండా చేసిన నియంత పాలనకు చరమగీతం పాడుదామన్నారు.

## మనోహర్ అరెస్టు అప్రజాస్వామికం: అచ్చెన్నాయుడు



జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌తో పాటు జనసేన నాయకులను విశాఖలో అక్రమంగా అరెస్టు చేయడాన్ని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా ఖండించారు. విశాఖలో అత్యంత రద్దీగా ఉండే ట్రైకూన్ జంక్షన్‌ను వైసీపీ నేతల స్వప్రయోజనాల కోసం మూసేసి ప్రజలను ఇబ్బంది పెట్టడం దుర్మార్గమని ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు మండిపడ్డారు. శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న ప్రతిపక్ష నేతలపై పోలీసులు దౌర్జన్యం చేయడం సరికాదు. వైసీపీ నేతల ఆస్తులకు వాస్తు దోషం ఉందంటూ ప్రజా రహదారిని మూసేయడం వైసీపీ అరాచకాలకు అద్దం పడుతోంది. నాలుగున్నరేళ్లలో కొత్తగా ఒక్క రహదారీ నిర్మించకుండా ఉన్న రహదారులను వాస్తు పేరుతో మూసేస్తారా? కేంద్ర ప్రభుత్వం రహదారుల నిర్మాణం కోసం కేటాయించిన నిధులను కూడా దారిమళ్లించి అక్రమాలకు పాల్పడుతున్నారు. రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా అమలవు తుందా? ప్రజా ప్రయోజనాల కోసం ఉపయోగించాల్సిన చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారు. వెంటనే ట్రైకూన్ జంక్షన్‌ను తెరిచి రహదారిని పునరుద్ధరించాలి. అరెస్టు చేసిన జనసేన నేతలను వెంటనే విడిచిపెట్టాలని తెలుగు దేశంపార్టీ డిమాండ్ చేస్తోందన్నారు.

# చారిత్రాత్మక మైలురాయి దాటిన యువగళం

## పండుగ వాతావరణంలో 3,000 కి.మీ పైలాన్‌ను ఆవిష్కరించిన యువనేత

## లోకేష్‌తో కలిసి అడుగులు వేసిన బ్రాహ్మణి, దేవాన్ష్, మోక్షజ్ఞ, భరత్

తుని/పాయకరావుపేట: యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర తుని నియోజకవర్గం తేటగుంట వద్ద చారిత్రాత్మక 3వేల కి.మీ. మైలు రాయికి చేరుకుంది. 3వేల కి.మీలు అధిగమించిన చారిత్రాత్మక ఘట్టానికి గుర్తుగా తుని యనమల గెస్ట్ హౌస్ వద్ద పైలాన్‌ను లోకేష్ ఆవిష్కరించారు. వైసిపి ప్రభుత్వం కల్పించిన అన్ని అడ్డంకులను అధిగమిస్తూ ప్రజలే సైన్యంగా యువగళం పాదయాత్ర 3000కి.మీ. మైలు రాయికి చేరింది. తుని నియోజకవర్గం తేటగుంట పంచాయతీలో ఈ మజిలీకి గుర్తుగా వైకాపా సర్కారు మూసేసిన పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు మళ్లీ ప్రారంభిస్తామని హామీ ఇస్తూ శిలా ఫలకం ఆవిష్కరించారు. కార్యక్రమానికి నారా బ్రాహ్మణి, దేవాన్ష్, మోక్షజ్ఞ, శ్రీభరత్, టిడిపి సీనియర్ నేతలు యనమల రామకృష్ణుడు, ఉభయగోదావరి జిల్లా ల సమన్వయకర్త ప్రత్తిపాటి పుల్లారావు తదితరులు హాజరయ్యారు. చారిత్రక మైలురాయి చేరుకున్న సందర్భంగా తేటగుంట జాతీయ రహదారి జనసంద్రంగా మారింది. లోకేష్ తో కలిసి కుటుంబసభ్యులు అడుగులు వేశారు. యువగళం బృందాలు ఆనందంతో కేరింతలు కొట్టాయి. వేలాది కార్యకర్తలు, అభిమానుల రాకతో జాతీయ రహదారి కోలాహలంగా మారింది. లోకేష్ కి సంఘీభావంగా నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాదయాత్రలో పాల్గొన్నారు. ఉభయ గోదావరి జిల్లాలనుంచి వేలాదిగా తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలతో పండుగ వాతావరణం నెలకొంది. తుని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద యువనేత లోకేష్‌కు వందలాది విద్యార్థులు సంఘీభావం తెలియజేస్తూ... సెల్ఫీకోసం పోటీపడ్డారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను లోకేష్ అడిగి తెలుసుకున్నారు. మా ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించి ఇక్కడే ఉద్యోగాలు లభించేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరారు. చంద్రబాబునాయుడు నేతృత్వంలో రాబోయే ప్రజాప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటుకు అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని యువనేత లోకేష్ చెప్పారు. టిడిపి-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగాల కోసం పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన






















# కాపు రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

- కాపులకు మేలుచేసింది టీడీపీ ప్రభుత్వమే!
- విలేకరి హత్యకేసుపై దర్యాప్తు జరిపిస్తాం
- కాపులతో ముఖాముఖిలో యువనేత లోకేష్




తుని: కాపులకు 5శాతం రిజర్వేషన్ ఇచ్చే విషయంలో తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని టీడీపీ యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. తుని నియోజకవర్గం ఎస్. అన్నవరం సాయివేదిక వద్ద కాపు సామాజికవర్గం ప్రతినిధులతో యువనేత లోకేష్ ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ...కాపులకు కష్టపడే తత్వం ఉంది. మీరు కష్టాన్ని నమ్ముకున్న వారు. దాహంగా ఉంది మంచి నీరు ఇవ్వండి అంటే చల్లటి మజ్జిగ ఇచ్చి పంపే గొప్ప గుణం ఉన్న వారు కాపు సోదరులు. సామాజిక సేవ లో ముందు ఉండేది కాపులు. కాపులను ఆర్థికంగానూ, రాజకీయం లోనూ ప్రోత్సహించింది టీడీపీ. కాపులకు ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంది చంద్రబాబు అని లోకేష్ అన్నారు.

## కాపుల సంక్షేమానికి రూ.3వేల కోట్లు ఇచ్చాం

కాపులకు కార్పొరేషన్ పెట్టింది టీడీపీ. రూ.3 వేల కోట్లు కాపుల సంక్షేమం కోసం ఖర్చు చేసింది టీడీపీ. కాపు విద్యార్థులకు విదేశీ విద్య పథకం ద్వారా రూ.10 లక్షల నుండి రూ.20 లక్షల ఆర్థిక సాయం అందించింది చంద్రబాబు. కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు రూ.18 వేలు ఆర్థిక సాయం అందించింది టీడీపీ. కాపులకు కీలక పదవులు ఇచ్చింది టీడీపీ మాత్రమే. బీసీలకు ఇబ్బంది లేకుండా కాపులకు 5 శాతం రిజర్వేషన్లు ఇచ్చింది టీడీపీ. జగన్ కాపులను నమ్మించి ద్రోహం చేసాడు. కార్పొరేషన్ కి ఏడాదికి 2 వేల కోట్లు 5 ఏళ్లలో 10 వేల కోట్లు అన్నాడు... ఐదేళ్లలో కనీసం కార్పొరేషన్ ద్వారా 10 రూపాయిలు ఇవ్వలేదు. జగన్ కాపు కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసాడు. జగన్ కాపుల రిజర్వేషన్లు రద్దు చేశాడు. తుని ఎమ్మెల్యే మాయా రాజా కాపులకు అన్యాయం జరుగుతున్నా ఏనాడూ జగన్ ని ప్రశ్నించలేదని లోకేష్ మండిపడ్డారు.

## విదేశీవిద్య రద్దుచేసిన జగన్

జగన్ విదేశీ విద్య పథకాన్ని రద్దు చేసాడు. ఎగ్జామ్స్ కి ప్రిపేర్ అయ్యే వారికి ఇచ్చే ఆర్థిక సాయాన్ని కూడా రద్దు చేసాడు. కాపుల కోసం కాపు భవనాలు, కళ్యాణ మండపాలు కట్టింది టీడీపీ. జిల్లా స్థాయిలో రూ. 5 కోట్లు, నియోజకవర్గం స్థాయిలో 1 కోటి రూపాయలతో కాపు భవనాలు ఏర్పాటు చేసింది టీడీపీ. టీడీపీ - జనసేన ప్రభుత్వం వచ్చిన వెంటనే దామాషా ప్రకారం కాపు భవనాలు, కళ్యాణ మండపాలు ఏర్పాటు చేస్తాం.

టీడీపీ హయాంలో ప్రారంభించిన కాపు భవనల నిర్మాణం జగన్ ప్రభుత్వం ఆపేసింది. దాడిశెట్టి రాజా అక్రమాలు అన్ని ఇన్ని కావు.. జర్నలిస్ట్ హత్య, శేషగిరి పై దాడి, అక్రమాలుపై సీబీఐ కేసు వేసి శిక్ష పడేలా చేస్తాం. తునిలో జరిగిన భూ దందా, ఇసుక అక్రమాలు, అవినీతి పై విచారణ జరిపి వడ్డీతో సహా మాయా రాజా తో కట్టిస్తాం. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విదేశీ విద్య పథకం అమలు చేస్తామని లోకేష్ చెప్పారు.

## ఇతర సంక్షేమ పథకాలూ కాపుల ఖాతాల్లోకే!

జగన్ అమ్మ ఒడి, పెన్షన్, ఫీజు రీయింబర్స్మెంట్ కూడా కాపుల సంక్షేమం ఖాతాలో రాస్తున్నాడు. కాపులకు ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంది టీడీపీ. కాపులకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నిలబెట్టుకోనిది జగన్. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే కాపు కార్పొరేషన్‌ని బలోపేతం చేస్తాం. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే కాపులను మరింతగా రాజకీయంగా ప్రోత్సహిస్తాం.

గతంలో బీసీలకు ఇబ్బంది లేకుండా కాపులకు టీడీపీ కల్పించిన 5 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేలా చూస్తాం. గతంలో చేసిన తీర్మానానికి కట్టుబడి ఉన్నామని లోకేష్ అన్నారు.

## కులాల మధ్య చిచ్చుపెడుతున్న జగన్

జగన్ కులాల మధ్య చిచ్చు పెట్టి రాక్షస ఆనందం పొందుతున్నాడు. మూడు నెలల్లో సైకో ప్రభుత్వం పోతుంది. ప్రజా ప్రభుత్వం వస్తుంది. బీసీ, ఎస్సీ, ఎస్టీలు, మైనార్టీలకి కూడా జగన్ తీరని ద్రోహం చేశాడు. జగన్ చంపేసిన స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌ని మనప్రభుత్వం వచ్చిన వెంటనే బలోపేతం చేస్తాం. జగన్ ప్రభుత్వం రూ. 12లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని ముంచేసింది. కేవలం ప్రతి ఏడాది వడ్డీ నే లక్ష కోట్లు అవుతుంది. రాష్ట్రం క్లిష్ట పరిస్థితి చూసి టీడీపీతో పొత్తు పెట్టుకోవాలని పవన్ ముందు కొచ్చారు. ప్రజల కోసం, రాష్ట్రం కోసం టీడీపీ- జనసేన పొత్తు పెట్టుకున్నాయి.పవన్ కళ్యాణ్‌ని రాష్ట్రంలో అడుగు పెట్టకుండా అడ్డుకుంది వైసీపీ ప్రభుత్వం. చంద్రబాబుని 53 రోజులు జైల్లో పెట్టి ఇబ్బంది పెట్టారు. ఒక్క ఆధారం చూపించలేదనా లోకేష్ అన్నారు.

## టీడీపీ - జనసేన జోడీ బ్లాక్ బస్టర్ జోడీ: జ్యోతుల నెహ్రూ

టీడీపీ సీనియర్ నేత జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ... టీడీపీ-జనసేన జోడీ బ్లాక్ బస్టర్ హిట్ అవుతుందన్నారు. కాపులకు 5 శాతం రిజ్వేషన్లను ఇచ్చింది టీడీపీ. మొదటి నుండి కాపులను రాజకీయంగా ప్రోత్సహించింది టీడీపీ. కాపులకు కార్పొరేషన్ పెట్టింది టీడీపీ అన్నారు. మాజీమంత్రి నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ... కాపులకు న్యాయం చేసింది చంద్రబాబు మాత్రమే. కాపులను అన్ని విధాలా ప్రోత్సహించింది టీడీపీనే అన్నారు.

## తుని నియోజకవర్గ కాపు ప్రతినిధులు మాట్లాడుతూ...

కాపులకు టీడీపీ ఇచ్చిన 5 శాతం రిజర్వేషన్లు జగన్ రద్దు చేసాడు. మమ్మలని మీ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆదుకోవాలి. కాపు కళ్యాణ మండపాలు, కాపు భవనాలు లేక ఇబ్బంది పడుతున్నాం. జగన్ పాలనలో కాపు కార్పొరేషన్ ని నిర్వీర్యం చేసాడు. ఒక్క రుణం కూడా ఇవ్వలేదు. జగన్ ఏదాదికి రూ.2 వేల కోట్లు ఇస్తానని మోసం చేసాడు. కనీసం కార్పొరేషన్ లో కుర్చీ, టేబుల్ లేని పరిస్థితి. అమ్మ ఒడి, పెన్షన్ లాంటి సంక్షేమ పథకాలు మా ఖాతా లో రాస్తున్నారు. శాసనసభ్యుడు రాజా ఆంధ్రజ్యోతి జర్నలిస్ట్ ని కూడా చంపాడు, టిడిపి నేత శేషగిరి పై కూడా హత్యాయత్నం జరిగింది. నియోజకవర్గం లో భూములు, ఇసుక దోపిడీ చేస్తున్నాడు. కాపులకు రాజకీయంగా తగిన ప్రాధాన్యత ఇవ్వాలి. జగన్ కాపులకు తీవ్ర అన్యాయం చేస్తున్నా వైసీపీ లో ఉన్న కాపు శాసనసభ్యులు కనీసం నోరు విప్పడం లేదు. జగన్.. కాపు విద్యార్థులకు విదేశీ విద్య, కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కోసం శిక్షణ ఆపేసాడు. జగన్ అందరికీ ఇస్తానని చెప్పిన కాపు నేస్తం కూడా కరెంట్ బిల్లు, ఇతర కారణాలతో ఇవ్వడం లేదు. టీడీపీ హయాంలో స్కిల్ డెవలప్మెంట్ ద్వారా కాపు సామాజికవర్గం యువత ట్రైనింగ్ తీసుకునే వారు ఇప్పుడు జగన్ స్కిల్ డెవలప్మెంట్ ని నిర్వీర్యం చేసాదని కాపు ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు.











# తునిలో యువగళానికి బ్రహ్మరథం



తుని పట్టణంలో యువనేత లోకేష్‌కు జనం బ్రహ్మరథం పట్టారు. యువగళం రాకతో తుని ప్రధాన రహదారి కిటకిటలాడిరది. భవనాలపై నిలబడి జనం యువనేతకు అభివాదం చేశారు. మహిళలు అడుగడుగునా నీరాజనాలు పడుతూ యువనేతకు సంఫీుభావం తెలిపారు. ఆనందంతో కేరింతలు కొడుతూ యువనేతను స్వాగతించారు. బాణాసంచా మోతలు, డప్పు శబ్దాలు, డిజె సౌండ్లతో తుని పట్టణం దద్దరిల్లింది.

## రైల్వేట్రాక్ దాటే సమయంలో ప్రమాదాలు: పాయకరావుపేట ఇందిరాకాలనీ ప్రజలు

పాయకరావుపేట ఇందిరా కాలనీ ప్రజలు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మేం ఇందిర కాలనీలో గత 40ఏళ్లుగా నివసిస్తున్నాం. మా కాలనీకి ఆనుకుని రాజీవ్ కాలనీ, దుర్గా కాలనీ, అంబేద్కర్ కాలనీ, లింగాల కాలనీ, దళితవాడ కంటోన్మెంట్ ప్రాంతం ఉన్నాయి. ఈ కాలనీ వాసులంతా పాయకరావుపేట వెళ్లాలంటే రైల్వేట్రాక్ దాటాలి. రైల్వే ట్రాక్ దాటే సమయంలో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. చేతివృత్తులు, వ్యవసాయం, ఉద్యోగాల పై ఆధారపడిన వారు, విద్యార్థులు నిత్యం ఈ ట్రాక్ దాటాల్సిన పరిస్థితి నెలకొంది. మీరు అధికారంలోకి వచ్చాక మా ప్రాంతంలో రైల్వే ట్రాక్ పై ఫ్లైఓవర్ లేదా అండర్ బ్రిడ్జి నిర్మించాలి.

### ఫ్లైఓవర్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం

జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మున్సిపాలిటీలు, స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారు. మున్సిపాలిటీల్లో కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లడానికి కూడా నిధుల్లేని దుస్థితి కల్పించారు. రైల్వే అధికారులతో మాట్లాడి పాయకరావుపేట రైల్వే ట్రాక్ పై ఫ్లైఓవర్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. పాయకరావుపేట పట్టణం ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెడతాం.

## అస్తవ్యస్తంగా మెయిన్ రోడ్డు : పాయకరావుపేట పట్టణ ప్రజలు

పాయకరావుపేట ట్రాన్స్ కో కార్యాలయం వద్ద పాయకరావుపేట పట్టణ ప్రజలు యువనేత లోకేష్‌ను వినతిపత్రం సమర్పించారు. మా ప్రాంతంలో మెయిన్ రోడ్డు అస్తవ్యస్తంగా ఉండడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాం. వర్షాలు వస్తే వర్షపు నీరంతా ఇళ్లలోకి వస్తోంది. టీడీపీ పాలనలో మెయిన్ రోడ్డు స్థానంలో డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.8కోట్లు మంజూరుచేసి పనులు ప్రారంభించారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఈ పనులన్నింటినీ నిలిపేసింది. అధికారులను ప్రశ్నిస్తే తూతూ మంత్రంగా రిపేరు పనులు చేయించారు. రోడ్డు కోసం పోరాడిన టీడీపీ నాయకులు, వంగలపూడి అనితను పోలీసులు నిర్బంధించి వేధించారు. మా పోరాటాలతో వైసీపీ ప్రభుత్వం కేవలం సింగిల్ రోడ్డు మాత్రమే నిర్మించింది. నేడు ట్రాఫిక్ రద్దీ వల్ల స్థానికులంతా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. డ్రైనేజీలు లేకపోవడంతో వర్షపునీరు, మురుగునీరు రోడ్లపైకి వస్తున్నాయి. మీరు అధికారంలోకి వచ్చాక మా ప్రాంతంలో డబుల్ రోడ్డు వేసి మా సమస్యలను పరిష్కరించాలి.

### రోడ్లు, డ్రైన్లు, ఇతర మౌలికసదుపాయాలన్నీ కల్పిస్తాం

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రోడ్ల పరిస్థితి అస్యవ్యస్థంగా తయారైంది. జగన్ దివాలాకోరు మొఖం చూసి రోడ్లకు టెండర్లు పిలచినా జనం పరారవుతున్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చాక పాయకరావుపేటలో రోడ్లు, డ్రైన్లు, ఇతర మౌలికసదుపాయాలన్నీ కల్పిస్తాం. ఇంటింటికీ కుళాయి అందజేసి 24/7 స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం.

## పరిశ్రమల వ్యర్థాలతో ఇబ్బందులు: వెంకటనగరం గ్రామస్తులు

పాయకరావుపేట హైవే వద్ద వెంకటనగరం గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. నక్కపల్లి మండలంలో హెటిరో పరిశ్రమ, పాయకరావుపేట మండలంలో డెక్కన్ పరిశ్రమ ఉన్నాయి. అచ్యుతాపురం సెజ్ ప్రాంతంలో పరిశ్రమల వ్యర్థాలతో ఇప్పటికే మత్స్యకారులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఈ పరిశ్రమలను పట్టించుకోకుండా వదిలేస్తున్నారు. కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలను అనుకుని ఉన్న గ్రామాల్లో మహిళలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. క్యాన్సర్, గుండె జబ్బులు, ఊపిరితిత్తులు సంబంధిత జబ్బులతో పాటు మహిళలకు గర్భస్రావాలు జరుగుతున్నాయి. మా వెంకటనగరం పంచాయతీలో సెజ్ పరిధిలోని పరిశ్రమలు సముద్రంలోకి పైపులైన్లు వేసేందుకు ప్రయత్నం చేస్తున్నారు. అనేక పోరాటాలతో ఈ ప్రయత్నాలను మేం అడ్డుకున్నాం. మీరు అధికారంలోకి వచ్చాక కాలుష్యాన్ని వదిలే పైపులు వేయకుండా నిలిపేయాలి. మత్స్యకారుల జీవనోపాధి పోకుండా ఆదుకోవాలి. మత్స్యకారుల పిల్లలకు పరిశ్రమల్లో ఉద్యోగాలు ఇప్పించాలి.

### సమస్యలు లేకుండా చూస్తాం

సంక్షేమాన్ని గాలికొదిలేసి ముడుపుల కోసం జగన్ సర్కార్ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోంది. జె-ట్యాక్స్ కోసమే కాలుష్యం వెదజల్లే పైపులైన్లకు జగన్ సర్కార్ యథేచ్ఛగా అనుమతులిస్తోంది. టిడిపి అధికారంలోకి వచ్చాక సముద్రజలాలు కలుషితం కాకుండా ట్రీట్ మెంట్ ప్లాంట్లను ఏర్పాటుచేస్తాం. మత్స్యకారులకు సమస్యలు లేకుండా కాలుష్యరహిత పరిశ్రమలు ఉండేలా చర్యలు తీసుకుంటాం. మత్స్యకారుల బిడ్డలకు పరిశ్రమల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.





















## ఉభయ గోదావరి జిల్లాల్లో పూర్తయిన యువగళం

# పాయకరావుపేట శివార్లలో లోకేష్‌కు ఉత్తరాంధ్రనేతల ఘనస్వాగతం

### ఉభయగోదావరి జిల్లాల్లో 23 రోజులపాటు 404 కి.మీ.ల సాగిన యువగళం









తుని/పాయకరావుపేట: యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఉభయగోదావరి జిల్లాల్లో పూర్తయింది. తూర్పుగోదావరి జిల్లాలో 13రోజులపాటు 178.5 కి.మీ.ల మేర పాదయాత్ర సాగింది. ఉభయగోదావరి జిల్లాల్లో 23రోజులపాటు 404 కి.మీ.ల మేర యువగళం పాదయాత్ర సాగింది. పాయకరావుపేట శివార్లలో తాండవ బ్రిడ్జి వద్ద ఉత్తరాంధ్ర నేతలు లోకేష్ కు అపూర్వ స్వాగతం పలికారు. యువనేతకు స్వాగతం పలికేందుకు వచ్చిన నాయకులతో తాండవ బ్రిడ్జి జనసంద్రంగా మారింది. పాయకరావుపేట ఇన్‌చార్జి వంగలపూడి అనిత నేతృత్వంలో యువనేతకు అపూర్వస్వాగతం లభించింది. ఆదివాసుల థింసా [illegible] సహా యువగళం పాదయాత్ర హోరెత్తింది. తుని నియోజకవర్గ శివార్లలో గోదావరి జిల్లాల నేతలు యువనేతకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఉభయగోదావరి జిల్లాల సమన్వయకర్త [illegible] పుల్లారావు, పార్టీ నాయకులు కెఎస్ జవహర్, నిమ్మకాయల చినరాజప్ప, [illegible] యువనేతకు వీడ్కోలు పలికారు. తాండవ బ్రిడ్జిపై యువనేతకు ఉత్తరాంధ్ర నేతలు కింజరాపు అచ్చెన్నాయుడు, అశోక్ గజపతిరాజు, అయ్యన్నపాత్రుడు, కళావెంకట్రావు, గంటా శ్రీనివాసరావు, పీలా గోవింద సత్యనారాయణ, బండారు సత్యనారాయణమూర్తి, [illegible] పాయకరావుపేట ఇన్‌చార్జి వంగలపూడి అనిత, [illegible] తదితరులు అపూర్వ స్వాగతం పలికారు. [illegible] యువనేతకు స్వాగతించారు. [illegible] 219వ రోజు యువనేత లోకేష్ 16.8 కి.మీ. పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 3028.7 కి.మీ.లు పూర్తయింది.















# ఉపాధ్యాయులకు జగన్ నమ్మక ద్రోహం: అశోక్‌బాబు

- ప్రభుత్వ ఉపాధ్యాయుడు మల్లేశ్ ఆత్మహత్యాయత్నానికి ముఖ్యమంత్రే కారణం
- మల్లేశ్ లేఖలోని అంశాలపై జగన్ రెడ్డి నోరు విప్పాలి
- అతడిని కాపాడి, కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలి
- సాటి ఉపాధ్యాయులు, ఉద్యోగులందరి సంతోషం, సంక్షేమానికి సంబంధించిన అంశాలనే మల్లేశ్ లేఖలో ప్రస్తావించాడు
- టీడీపీ ప్రభుత్వం రాగానే ఉద్యోగుల న్యాయబద్ధమైన డిమాండ్లు పరిష్కరిస్తుంది



[illegible]

**మోసపోయిన జాబితాలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు కూడా చేరడం నిజంగా బాధాకరం**

[illegible]

**తొందరపడి జీవితాలు పాడు చేసుకోవద్దు**


[illegible]

**సీఎంపై క్రిమినల్ కేసు పెట్టించేవరకు ఆలోచించాలి**

[illegible]

# వైసీసీ ఎమ్మెల్యేల రాజీనామాల పరంపర

- తాజాగా మంగళగిరి ఎమ్మెల్యే ఆర్.కె. రాజీనామా
- అదే బాటలో మరో 50 మంది!
- రానున్న ఎన్నికల్లో ఓటమి భయం
- పోటీని తప్పుకునేందుకు పలు మార్గాలు వెతుకుతున్న వైసీపీ నేతలు



[illegible]

**వైసీపీకి షాక్ ఇవ్వనున్న మరో 50 మంది ఎమ్మెల్యేలు**

[illegible]

**ఇప్పటికే అసంతృప్తి రాగాలు**

[illegible]

## 11 మంది ఇంఛార్జ్‌ల మార్పు... వైసీపీలో కలవరపాటుకు సూచిక

[illegible]

# బహిష్కరణపై సుప్రీంకోర్టుకు మొయిత్రా



# జగన్ హామీలు విస్మరించినందునే
# ఉపాధ్యాయుడి ఆత్మహత్యాయత్నం

- టీడీపీ అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ ధ్వజం



# ఆ పులిని చంపేయండి

- కేరళ ప్రభుత్వ ఆదేశాలు



# కర్ణాటకలో దారుణం..
# మహిళను నగ్నంగా ఊరేగించి, స్తంభానికి కట్టేసి..

# పోలవరంపై సుప్రీంలో కేంద్రానికి చుక్కెదురు
## ఏపీ హైకోర్టులోనే తేల్చుకోవాలని ఆదేశం

- ప్రాజెక్ట్ పూర్తి ఖర్చు కేంద్రం భరించాలంటూ ఏపీ హైకోర్టులో కేవీపీ పిటిషన్
- ఢిల్లీ హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంలో కేంద్రం అభ్యర్థన



# మార్గదర్శి ఆస్తుల జప్తు చెల్లదు:
## గుంటూరు జిల్లా కోర్టు

## మూతపడ్డ అన్నా క్యాంటీన్.. పేదల కడుపు కొట్టిన కాపు

- 50వారాల సెల్ఫీ చాలెంజ్‌లో భాగంగా రాయదుర్గంలో కాలవ



[illegible]

## యువగళం పాదయాత్ర జనగళంగా మారింది



- మడకశిర నియోజకవర్గ ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామి

[illegible]

# జగన్ రెడ్డి.. ఇప్పటికైనా మేలుకో..!

- ఉపాధ్యాయున్ని ఆత్మహత్యలు చేసుకునే స్థాయికి తెచ్చావ్
- చదువు నేర్పే వారితో చేయరాని పనులు చేయిస్తున్నావ్
- సీపీఎస్ రద్దు ఏమైంది..? వేతనాలు ఎక్కడా..?
- జగన్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగిన మాజీ మంత్రి పరిటాల సునీత
- ఆత్మహత్యాయత్నం చేసిన మల్లేశ్ కు సునీత పరామర్శ



[illegible]

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చిరునామా తెలుగుదేశం పార్టీ



- కలికిరి గుట్టపాలెం పంచాయతీలో బాబు షూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో నల్లారి

[illegible]

## కండ్రిగలో పనిరాకుండా పోయిన వందల ఎకరాల పంట

- నీటమునిగిన వరి పొలాలను పరిశీలించిన టీడీపీ నేతలు
- నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్



[illegible]

## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం : పులివర్తి సుధారెడ్డి



[illegible]

# రాష్ట్ర రాజకీయాల్లో సంచలన మార్పులకు నాందిగా యువగళం

- నారా లోకేశ్ కు సంఘీభావం తెలిపిన మాజీ మంత్రి ప్రత్తిపాటి



[illegible]

# మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కేకు తత్వం బోధపడిందా?

- జగన్ కు అండగా నిలిచి అమరావతిని నాశనం చేయాలని చూశారు
- అమరావతిని వ్యతిరేకించిన ఎమ్మెల్యే ఆర్కే పరిస్థితి ఇప్పుడేంటి?
- మీడియా సమావేశంలో ప్రశ్నించిన తెనాలి శ్రావణ్ కుమార్



[illegible]

యువగళం పాదయాత్ర 3 వేల కిలోమీటర్లు పూర్తి చేసుకోవడం అభినందనీయం

[illegible]

# తుపాను కంటే జగన్ చేతికానితనంతోనే అధిక పంట నష్టం

- దుగ్గిరాల, తాడేపల్లి మండలాల్లో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన టీడీపీ, జనసేన నాయకులు
- ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టాన్ని అంచనావేసి రైతులను ఆదుకోవాలని
- ఈ క్రాప్‌తో సంబంధం లేకుండా నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేయాలని డిమాండ్



[illegible]

## రైతులు ఇబ్బందులు పడుతుంటే...

# తాడేపల్లి ప్యాలెస్ లో నిద్రపోతున్న జగన్

- తుపాను కారణంగా దెబ్బతిన్న రైతుల్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి
- మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు, టీడీపీ నేతలతో కలిసి తుపాను బాధిత రైతుల్ని పరామర్శించిన కొల్లు రవీంద్ర

[illegible]



